# ఐటీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఐటీ రంగంలో నైపుణ్యం పొందాలని నిపుణులు సూచించారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల ఐటీ విభాగం ఆధ్వర్యంలో పీహెచ్‌పీ, డాట్‌నెట్ అంశాలపై బుధవారం సదస్సు జరిగింది. దీనికి బెంగళూరు ఐబీఎం సీనియర్ అసోసియేట్ ఇంజినీర్ అర్చన విచ్చేసి పీహెచ్‌పీలో ప్రధాన అంశాలైన కేక్, కుకీస్, సెషన్స్, ఫంక్షన్స్‌తో పాటుగా డాట్‌నెట్‌లో అంశాలపై ఎఎస్‌డీ, సిషార్ప్, ఏడీవో, వెబ్ సర్వీసెస్‌ను పవర్‌పాయింట్‌లో విశదీకరించారు. ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ పట్ల పరిజ్ఞానాన్ని, వాటి ఉపయోగాలను, నూతన ఆవిష్కరణలను ఉదాహరణలతో వివరించారు. తొలుత కళాశాల డైరెక్టర్ ఫాదర్ థైనీస్ మాట్లాడుతూ ఐటీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. సదస్సులో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఫాదర్ థామస్, ప్రిన్సిపల్ ఒ. మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంపై లయోలాలో సదస్సులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ, ఈసీఈ విభాగాల ఆధ్వర్యంలో శనివారం సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సులు జరిగాయి. వీటిని కళాశాల డైరెక్టర్ ఫాదర్ థైనీస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఫాదర్ మిల్కీయార్, ప్రిన్సిపల్ ఒ.మహేష్‌లు ప్రారంభించి కంప్యూటర్ రంగంలో వస్తున్న పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఐటీ విభాగంలో జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా పి. పవన్‌కుమార్ విచ్చేసి 'హడూప్' సాంకేతిక పరిజ్ఞానాన్ని విశ్లేషించారు. విభాగాధిపతి కిషోర్‌బాబు పర్యవేక్షించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ విభాగం ఆధ్వర్యంలో 'మాట్‌లాబ్' పరిజ్ఞానంతో వివిధ రంగాల్లో సాంకేతిక అభివృద్ధి నేటి సమాజాభివృద్ధికి ఏవిధంగా ప్రభావితం చేస్తుందో అనిల్ రాజు వివరించారు. అలాగే సిగ్నలింగ్ ప్రాసెసింగ్ వ్యవస్థలో అధునాతన అవసరాలను పవర్ పాయింట్ ద్వారా విశదీకరించారు. ఈసీఈ విభాగాధిపతి రామకృష్ణ పర్యవేక్షించారు.

# ఐటీ రంగంలో ఆండ్రాయిడ్దే ప్రధాన భూమిక

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఐటీరంగంలో ఆండ్రాయిడ్ అప్లికేషన్స్‌దే ప్రధాన పాత్ర వంటిదని, విద్యార్థులు ఆదిశగా పరిశోధనలు జరపాలని వాషింగ్టన్ అమెజాన్ గ్రూప్ డైరెక్టర్ జి. శివరామకృష్ణ అన్నారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల ఐటీ విభాగం ఆధ్వర్యంలో శనివారం 'లేటెస్ట్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటర్ టెక్నాలజీ' అంశంపై సదస్సు జరిగింది. దీనికి ముఖ్య ఉపన్యాసకునిగా విచ్చేసిన శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఆండ్రాయిడ్ అప్లికేషన్స్‌పై విదేశాల్లో వాడుతున్న పద్ధతులను వివరించారు. ఆదిశగా విద్యార్థులు తమ కంప్యూటర్ నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. తొలుత సదస్సును కళాశాల డైరెక్టర్ ఫాదర్ థైనీస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఫాదర్ మిల్కీయోర్, ఫాదర్ థైనీస్‌లు ప్రారంభించి విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సదస్సును ఐటీ విభాగాధిపతి ఎస్. కిషోర్‌బాబు పర్యవేక్షించగా, ప్రిన్సిపల్ ఒ. మహేష్, ఐటీ, సీఎస్ఈ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివరామకృష్ణ

# పరిజ్ఞానంపై పట్టు సాధించాలి

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** సాంకేతిక పరిజ్ఞాన లోకంలో ఇమడాలంటే ప్రతి విద్యార్థి ప్రోగ్రామింగ్ పరిజ్ఞానంతో పాటుగా నూతన ఆవిష్కరణలపై పట్టు సాధించడం తప్పనిసరని నిపుణులు పేర్కొన్నారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల ఐటీ విభాగం ఆధ్వర్యంలో 'డేటా మైనింగ్ అండ్ బిగ్ డేటా' అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో హైదరాబాద్ జేఎన్‌టీయూ కంప్యూటర్ సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ సుప్రీతి కె.పూజారి విచ్చేసి విద్యార్థులతో మాట్లాడుతూ డేటామైనింగ్‌లో ప్రధాన అంశాలైన టెక్ట్స్ క్లస్టరింగ్, మైనింగ్, వెబ్ యూసేజీ మైనింగ్, డేటా ఆర్గనైజేషన్ అండ్ మల్టీ డైమెన్షనల్.. తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తొలుత సదస్సును కళాశాల డైరెక్టర్ ఫాదర్ థైనీస్ ప్రారంభించి ఐటీ రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఫాదర్ మెల్క్యూర్, ఐటీ విభాగాధిపతి కిశోర్‌బాబులు మాట్లాడారు. సదస్సును ప్రిన్సిపల్ మహేష్ పర్యవేక్షించారు.

# 'హడూప్'పై సదస్సు

గుణదల : ఐటీ రంగంలో హడూప్ కోర్సుకు ప్రాధాన్యముందని సీనియర్ హడూప్ అడ్మినిస్ట్రేటర్ పి.పవన్‌కుమార్ అన్నారు. ఆంధ్ర లయోల ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం హడూప్‌పై వర్క్‌షాపు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్కిటెక్చర్, ఇండస్ట్రీస్ రంగాల్లో హడూప్ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ప్రోగ్రాం లాంగ్వేజిలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ పాదర్ థైనీస్, హెచ్‌వోడీ కిషోర్‌బాబు, ఫాదర్ మెల్కియోర్, ప్రిన్సిపాల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.